# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలం

- జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి
- ఎన్నికల మ్యానిఫెస్టోతో ఇంటింటి ప్రచారం

దేవరకద్రరూరల్(చిన్నచింతకుంట)/దేవరకద్ర, అక్టోబర్ 27 : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు రూపొందించి ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ ఫలం అందజేస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం చిన్నచింతకుంట మండలం గూడూరులో బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మార్చేందుకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధించారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామంలోని గడపగడపకు వెళ్లి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ వెంకటేశ్, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోట రాము, సర్పం చ్ కాంతా రావు, పీఏసీసీఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దశరథ్‌రెడ్డి, రైతు బంధు సమితి సభ్యులు కరుణాకర్‌రె డ్డి, మన్నెం గౌడ్, అజయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ సు రేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు బాలరాజు, నాయకు లు వజీఆర్ బాబు, యాకోబ్, మహిపాల్, సత్యంసాగర్, రాధాకృష్ణ, యుగేందర్‌రెడ్డి, చాల్మారెడ్డి, సయ్యద్ జక్కి, ఎండీ మజరోద్దీన్, బైండ్ల రాములు, బాల రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

### కొత్తకోటలో..

కొత్తకోట, అక్టోబర్ 27 : మండలంలోని నాచారంపేటతండాలో హజ్రత్ అలీ దర్గాలో శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి అల మంజుల ప్రత్యేక పూజలు చేశారు. దర్గాలోని చాదర్, పూలమాల వేసి ఆమె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జయరాంతండా, వట్లంపాడితండా, విలియంకొండ తండా, నాటవెల్లి పెద్ద తండాలో ఎన్నికల మ్యానిఫెస్టోపై ఆమె గిరిజనులకు వివరించారు. రాబోయే కాలంలో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. కొత్తకోట పట్టణంలోని 1 నుంచి 15వ వార్డు వరకు కౌన్సిలర్లు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సర్పంచులు చంద్రకళ, లావణ్య, దేవి, నారమ్మ, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, కొండారెడ్డి, తిరుపతయ్య, రామ్మోహన్‌రెడ్డి, ఖాజ మైనుద్దీన్, నాగన్నసాగర్, కోఆప్షన్ సభ్యులు మిసేక్, వహీద్, అల్లాభాష, గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, శ్రీనుజీ, మహేశ్, రవి పాల్గొన్నారు.

### మదనాపురంలో..

మదనాపురం, అక్టోబర్ 27 : దేవరకద్ర నియోజకవర్గంలో అభివృద్ధే మంత్రంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం పక్కా సాధిస్తాడని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు యాదగిరి అన్నారు. శుక్రవారం మండలంలోని దుప్పల్లిలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శివశింకర్, ఉప సర్పంచ్ మణివర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు రాములు, గ్రామాధ్యక్షుడు ప్రవీణ్‌చారి, మాజీ ఎంపీటీసీ నాగన్నయాదవ్, ఆంజనేయులు పాల్గొన్నారు.



కొత్తకోట : తండాలో విస్తృత ప్రచారం చేస్తున్న ఆల మంజుల

### మూసాపేటలో..

మూసాపేట, అక్టోబర్ 27 : మండలంలోని వేముల తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యాసాగర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్, సర్పంచ్ అరుణరఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

భూత్పూర్, అక్టోబర్ 27 : బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 10వ వార్డులో ప్రచారం చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారు. ముఖ్యంగా రైతుబంధు, కల్యాణలక్ష్మి, రైతుబీమా, 24గంటల ఉచిత కరెంట్, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్‌లోకి తీసుకురావడం, అదే విధంగా కరివెన ప్రాజెక్టును మంజూరు చేసి, పనులను పూర్తి చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని కార్యకర్తలంతా కలిసి కట్టుగా పని చేయాలని కోరారు. కొత్తమొల్గరలో, మద్దిగట్ల, అన్నాసాగర్, పోతులమడుగు, హస్నాపూర్, తాటికొండ, వెల్కిచర్ల, అమిస్తాపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, ముడా డైరెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, నాయకులు సత్యనారాయణ, ఆల శివవర్ధన్‌రెడ్డి, బాలస్వామి, అశోక్‌గౌడ్, రాములు, సురేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న యువకుడి పాట..

- అభినందించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 27 : బీఆర్‌ఎస్ పాలనలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధిపై ఆయన వ్యక్తిగత మనస్తత్వంపై రాచాల గ్రామానికి చెందిన అరవింద్ సొంతంగా రాసిన పాట, పాడిన విధానం అందరిని ఆకట్టుకున్నది. అడ్డాకుల మండలం చారాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో అరవింద్ పాడిన పాట ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితోపాటు అక్కడున్న అందరిని ఆకట్టుకున్నది. అందుకు ఎమ్మెల్యే ఆల, జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగార్జునరెడ్డి ఆ యువకుడిని ప్రత్యేకంగా అభినందించారు.



అరవింద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆల



అన్నాసాగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మూసాపేట : వేములలో ప్రచారం చేస్తున్న నాయకులు



మదనాపురం : దుప్పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



దేవరకద్రలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం తరలింపు జరుగనున్న సందర్భంగా ప్రభుత్వ అధికారులు, పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోని పలు గ్రామాల్లో వాహనాలు తనిఖీ చేశారు.

### కొత్తకోటలో..

కొత్తకోట, అక్టోబర్ 27 : పట్టణ సమీపంలోని మదనాపురం రోడ్డులో సాయిబాబా గుడి వద్ద శుక్రవారం వాహనాలను ఎస్సై మంజునాథ్‌రెడ్డి ముమ్మరంగా తనిఖీ చేశారు. కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆర్టీసీ బస్సులో అనుమానాస్పదంగా ఉన్న బ్యాగులను తనిఖీ చేశారు. ఎన్నికల్లో డబ్బులను నియంత్రించేందుకు తన సిబ్బందితో తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులను నిర్వహిస్తే తన దృష్టి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అథ్లెటిక్స్ టోర్నీ సాంకేతిక నిపుణుడిగా చిరంజీవి

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 27 : గోవాలో జరుగుతున్న జాతీయ క్రీడ ఉత్సవాల్లో అథ్లెటిక్స్ పోటీలకు జిల్లాకు చెందిన వ్యాయమ ఉపాధ్యాయుడు చిరంజీవి నియమితులయ్యారు. జాతీయ పోటీలకు సాంకేతిక నిపుణులుగా ఎంపికావడంతో జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్ష, కార్యదర్శులు టోనీ మార్టిన్, శరత్‌చంద్ర, ఉపాధ్యక్షుడు రాజేంద్రకుమార్, కోచ్‌లు సాధిక్‌అలీ, ఆనంద్‌కుమార్, సునీల్‌కుమార్, శ్రీనివాసులు చిరంజీవిని అభినందించారు.

## మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 27 : గ్రామాల్లో కిరాణా దు కాణాల్లో, బెల్ట్‌దుకాణాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కౌకుంట్ల తాసీల్దార్ ఎల్లన్న హెచ్చరించారు. శుక్రవారం కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లి, ఇస్రంపల్లి, కౌకుంట్ల గ్రా మాల్లోని పలువురు మద్యం అమ్మకందారులు గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయం జరుపుతున్న సందర్భంగా, దేవరకద్ర పోలీసులు చట్టపరంగా తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో మద్యం విక్రయిస్తే లక్ష రూపాయల జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా ఉంటుందని విక్రయదారులను హెచ్చరించారు.

## వాల్మీకి జయంతి నిర్వహించాలి

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 27 : ప్రతి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య పిలుపునిచ్చారు. మండలంలోని పోన్నకల్‌లో ఆయన శుక్రవారం స్థానిక మీడియాతో మాట్లాడారు. వాల్మీకి మహర్షి రామయాణాన్ని రచించి తమ జాతీకే మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన జయంతి వేడుకలో ప్రతి వాల్మీకి బిడ్డ పాల్గొని ఆయనకు నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఊర్కొండ, అక్టోబర్ 27 : జడ్చర్ల మండలంలోని రేవెల్లి గ్రామ సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు తల్లి జగదాంబ గురువారం మృతి చెందారు. విషయం తెలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేతోపాటు నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్మన్ ఊర్కొండ జెడ్పీటీసీ శాంతకుమారి, నాయకులు రవింద్, గోపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

## అందరికీ సీఎం కేసీఆర్ భరోసా

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 27 : పేద, మధ్య తరగతి కుటుంబాలన్నింటికీ సీఎం కేసీఆర్ భీమా భరోసా లభిస్తుందని అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోన్నకల్‌లో మండ్ల రాజేందర్(45) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలిసిన జెడ్పీటీసీ రాజేందర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా అదేగ్రామానికి చెందిన సూరి(35) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని కూడా జెడ్పీటీసీ పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.

## సైకిల్ ర్యాలీలో డీఐజీ, ఎస్పీ

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 27 : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జోగుళాంబ జోన్ 7– డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ హర్షవర్ధన్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీఐజీ ముఖ్య అతిథిగా హాజరై పోలీసు ఫ్లాగ్ డేలో భాగంగా సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో డీఐజీ, ఎస్పీ కూడా పాల్గొన్ని పట్టణంలోని మెట్టుగడ్డ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ ఎస్పీ సురేశ్ కుమార్, డీఎస్పీలు మహేశ్, శ్రీనివాసులు, రమణరెడ్డి, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 27 : స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక స్టేడియం మైదానంలో ఉమ్మడి జిల్లా బాల, బాలికల అండర్–14, 17 అర్చరీ, యోగా జట్ల ఎంపికలు నిర్వహించారు. ఎంపికలను డీవైఎస్‌వో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీలు పాపిరెడ్డి, రమేశ్‌బాబు, రాంచందర్, వేణుగోపాల్, విలియమ్స్ పాల్గొన్నారు.